శ్రీరంగరెడ్డిని పరామర్శిస్తున్న కేటీఆర్

శ్రీరంగరెడ్డిని పరామర్శించిన కేటీఆర్

మరిపెడ : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నూకల శ్రీ రంగరెడ్డి తండ్రి నూకల శ్రీనివాస్‌రెడ్డి హైదరాబాద్‌లో మృతి చెందారు. మంగళ వారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శ్రీనివాస్‌రెడ్డి భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్సీ సత్యవతి, డోర్నకల్ నాయకులు ఉన్నారు.

కంకర బోర్డ్ హైస్కూల్‌లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

బకాయిల విడుదలకు కృషి చేస్తా

ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

మహబూబాబాద్ రూరల్, మార్చి 11 : ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిల విడుదలకు ప్రత్యేక కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత మొదటిసారి మంగళవారం మధ్యాహ్నం పట్టణంలోని కంకరబోర్డ్ హైస్కూల్‌ను సందర్శించారు. అనంతరం ఉపాధ్యాయ బృందం శ్రీపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు, కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లకు మినిమం టైం స్కేల్ వర్తించేలా కృషి చేస్తానన్నారు. గురుకుల, మోడల్‌స్కూల్ ఉపాధ్యాయులు, మ్యూచువల్ బదిలీలు తదితర సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేస్తానన్నారు. తనపై నమ్మకంతో గెలిపించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా భద్రీ నారాయణ, మిర్యాల సతీశ్‌రెడ్డి, గీత, భూక్యా రాంజీనాయక్, రామారావు, ఉమాదేవి, వెంకటరెడ్డి, హల్యానాయక్, శ్రీధర్, గాయత్రి పాల్గొన్నారు. ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డిని డోర్నకల్ పీఆర్టీ యూ సభ్యులు వెంపటి సీతారాములు, అంగోత్ రమేశ్, శ్రీధర్ మంగళవారం కురవిలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.

బతుకమ్మ చెరువు కట్టను పరిశీలిస్తున్న కలెక్టర్

అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

డోర్నకల్, మార్చి11: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలో ఎల్ఆర్ఎస్, వివిధ అభివృద్ధి పనులు, కేజీబీవీని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. అన్ని వసతి గృహాల్లో క్రమం తప్పకుండా మెనూ పాటించాలన్నారు. ఎల్ఆర్ఎస్ కట్టిన వారికి ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ద్వారా సమాచారం అందించి, వారిలో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ అహ్మద్, కేజీబీవీ ప్రత్యేకాధికారి మున్నీ, సిబ్బంది పాల్గొన్నారు.

ఎండిన పాలం @1500

- సాగు నీళ్లు లేక ఎండుతున్న పంట పొలాలు
- దిక్కుతోచక పశువుల మేతకు అమ్ముకుంటున్న రైతులు

నర్సింహులపేట, మార్చి 11: ఎండుతున్న పంటలను కాపాడుకునేందుకు అన్నదాతలు అరిగోస పడుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంట, చేతికొచ్చే సమయంలో కండ్ల ముందే ఎండిపోతుంటే.. చేసేదేమీ లేక కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. కొందరు రైతులైతే ఇక లాభం లేదనుకొని పశువుల మేతకు అమ్ముకుంటున్నారు. ఆకేరువాగును నమ్ముకొని వరి వేసిన చేసిన రైతులకు సాగు నీటి కష్టాలు తప్పడంలేదు. వాగులో చుక్కనీరు లేక జేసీబీలతో గుంత తీస్తున్నారు. అయి తే, రైతులందరూ ఒకేసారి గుంతలు తీయడంతో ఏ ఒక్కరి నీళ్లు సరిగ్గారాక పంటలు ఎండుతున్నాయి. ఐదేళ్లలో లేని సాగునీటి కష్టాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ మొదలయ్యాయని రైతులు శాపనార్థాలు పెడుతున్నారు. మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో కొత్తకుంట నమ్ముకొని సాగు చేసిన వరిపొలం ఎండిపోతున్నది. దీంతో రైతు ఎకరం వరిని గొర్రెలు మేపుకునేందుకు రూ. 1500లకు అమ్ముకున్నాడు.

కొమ్ములవంచలో ఎండిపోయిన వరి పొలంలో మేస్తున్న గొర్రెలు

వేసిన ఎకరం ఎండిపోయింది..

ఎకరం భూమిని రూ.15వేతకు కౌలుకు తీసుకున్నా. గత వానకాలంలో వర్షాలు ఎక్కువగా కురియడంతో పంట చేతికి రాలేదు. అప్పుడు రూ.20వేలు నష్టం జరిగింది. యాసంగి సాగుకు రూ.15వేలు పెట్టుబడి పెట్టిన. బావిలో నీళ్లు లేవు. కుంట నీళ్లు రావడం కష్టంగా ఉంది. దీంతో ఎకరం వరి పొలం ఎండిపోయింది. కౌలు పైసలు కుడా రాలేదు.

– గుగులోత్ జమ్లా, రూప్లాతండా, కౌలు రైతు

వేదిక ఏదైనా.. హాజరు కావాల్సిందే..!

- డ్వాక్రా గ్రూప్ సభ్యులు రావాలని ఏపీఎం ఆదేశాలు
- లేకుంటే కఠిన చర్యలుంటాయని హెచ్చరిక
- 'వెటా' మహిళా దినోత్సవ వేడుకలపై వివాదం

తొర్రూరులో మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డ్వాక్రా గ్రూపు మహిళలు

తొర్రూరు మార్చి11: మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం 'వెటా' ఆధ్వర్యంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి తొర్రూరు మండలంలోని వివిధ గ్రామా ల డ్వాక్రా గ్రూపుల సభ్యులు 100 శాతం హాజరుకావాలని ఏపీఎం చిలుక సంజీవరావు ఆదేశాలు జారీ చేశారు. హాజరుకాకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నిర్ణయంపై మహిళా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. మహిళా దినోత్సవం అనేది స్వేచ్ఛ, సమానత్వాన్ని ప్రోత్సహించే ఉత్సవం అని, బలవంతపు ఆదేశాలు మహిళల స్వేచ్ఛను హరించడమేనని విమర్శించాయి. ప్రైవేట్ కార్యక్రమానికి రావాలని ప్రభుత్వ అధికారులు పెత్తనం చేయడమేంటని ప్రశ్నించారు. ఈ విషయంపై స్పందించిన ఏపీఎం చిలుక సంజీవరావు ఎమ్మెల్యే సూచన మేరకే, ప్రభుత్వ అధికారిక సమావేశంగా భావించి హాజరుకు ఆదేశాలు జారీ చేశానన్నారు.

బయ్యారంలో గంజాయి కలకలం

- ఒడిశా నుంచి వరంగల్‌కు తరలిస్తుండగా పట్టివేత
- రూ.10లక్షల విలువైన 20కిలోల ఎండు గంజాయి సీజ్

పట్టుబడిన గంజాయిని తూకం వేయిస్తున్న పోలీసులు

బయ్యారం, మార్చి 11 : ఒడిశా రాష్ట్రం నుంచి వరంగల్‌కు తరలిస్తున్న ఎండు గంజాయిని మంగళవారం బయ్యారంలో పోలీసులు పట్టుకున్నారు. సీఐ రవికుమార్ కథనం ప్రకారం.. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ఎస్సై తిరుపతి సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తున్నారు. అక్కడే ఇద్దరు వ్యక్తులు బ్యాగులతో బస్సు కోసం ఎదుటు చూస్తున్నారు. పోలీసులకు అనుమానం వచ్చి వారి బ్యాగులను తనిఖీ చేయగా, కవర్లలో పెట్టి ఉన్న 10 కట్టల గంజాయి దొరికింది. సుమారు రూ.10లక్షల విలువ చేసే 20 కిలోల ఎండు గంజాయిని ఒడిశా రాష్ట్రం రాష్ట్రం ప్రతాపూర్, సిరపంగి గ్రామాలకు చెందిన సంతోష్‌నాయక్, అర్జున్‌దాస్ వరంగల్‌కు తీసుకెళ్తుంగా పట్టుకొని, ఇద్దరిని అదుపులో తీసుకున్నట్లు సీఐ తెలిపారు. గంజాయిని సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, సిబ్బంది రమేశ్, సతీశ్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ట్యాంకుపై నుంచి పడి ఒకరి మృతి

డోర్నకల్ : ఓవర్ హెడ్ ట్యాంకు పై నుంచి పడి ఒకరు మృతి చెందిన ఘటన మంగళవారం డోర్నకల్‌లో జరిగింది. రామగుండానికి చెంది అంజత్ ఖాన్ (33) డోర్నకల్ రైల్వే స్టేషన్ రన్నింగ్ రూమ్ సమీపంలో ఓవర్ హెడ్ ట్యాంకు పై పని చేస్తూ ప్రమాదవశాత్తు కిందపడి పోయి, అక్కడికక్కడే మృతిచెందాడు. ఘటనా స్థలాన్ని ఆర్‌పీఎఫ్ , సివిల్ పోలీసులు పరిశీలించారు.

హౌసింగ్ బోర్డ్ కాలనీ నూతన కమిటీ

మహబూబాబాద్ రూరల్, మార్చి 11 : మానుకోట మున్సిపాలిటీ హౌసింగ్ బోర్డ్ కాలనీ నూతన కమిటీని మంగళవారం కాలనీవాసుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కట్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా గార్లపాటి జయపాల్‌రెడ్డి, కోశాధికారిగా బానోత్ కానీంను ఎన్నుకున్నారు. కాలనీని అన్ని విధాలా అభివృద్ధి చేసేలా పని చేస్తానని వెంకన్న అన్నారు.

లింగనిర్ధారణ చట్టంపై అవగాహన

కురవి, మార్చి 11 : బలపాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో లింగ నిర్ధారణ చట్టం, 'బేటీ బచావో.. బేటీ పడావో'పై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ మహేశ్వరి మాట్లాడుతూ... సమాజంలో స్త్రీ, పురుష లింగ నిష్పత్తి సమానంగా ఉండేలా అందరికీ అవగాహన కల్పించాలన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట విరుద్ధమన్నారు. అబార్షన్లకు ప్రోత్సహిస్తే ఐదు సంవత్సరాలు జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా విధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బలపాల పీహెచ్‌సీ డాక్టర్ స్రవంతి, డాక్టర్ యశ్విని, అరుణ, సంధ్యారాణి, భద్రమ్మ, శోభ, ఏసుమణి, సిబ్బంది పాల్గొన్నారు.

మక్కజొన్న పంట క్షేత్ర పర్యటన

కేసముద్రం : మండలంలోని కల్వల గ్రామంలో మామిడాల శ్రీనివాస్ సాగు చేసిన శ్రీకర్ సీడ్స్ వారి విలాస్ మక్కజొన్న పం టను రాజరాజేశ్వరి సీడ్స్, ఫెస్టిసైడ్స్ ఆధ్వర్యంలో మంగళవారం క్షేత్ర పర్యటన నిర్వహించారు. సుమారు 15 గ్రామాల నుంచి వచ్చిన రైతులు పంటను పరిశీలించారు. కంకి పరిమాణం పెద్దదిగా, 20 వరుసల గింజలు ఉన్నట్లు గుర్తించారు. కార్యక్రమంలో కంపెనీ మేనేజర్ భరత్, సిబ్బంది శ్రీనివాస్, చంద్రశేఖర్, డీలర్ శ్రీనివాస్‌రెడ్డి, రైతు లు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన తహసీల్దార్

ఇనుగుర్తి : మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న పం టపొలాలను మంగళవారం తహసీల్దార్ దామోదర్, మండల వ్యవసాయ అధికారి మహేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున భూగర్భ జలా లు అడుగంటి పంట పొలాలు సరైన సమయంలో నీళ్లు అందక ఎండిపోతున్నాయన్నారు. ఏవో మాట్లాడుతూ.. నీటిఎద్దడి అధికంగా ఉంటే లీటర్ నీటిలో 10 గ్రాముల యూరియాను కలిపి పిచికారీ చేయాలని సూచించారు.

108 అంబులెన్స్ తనిఖీ

కురవి : సీరోలు మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ వాహనాన్ని జిల్లా మేనేజర్ బత్తిని మహేశ్ మంగళవారం తనిఖీ చేశారు. వాహన పనితీరు, రికార్డులు, వాహనంలో నిల్వ ఉన్న మందుల ముగింపు తేదీలను పరిశీలించారు. ఈఎంటీ కేసు తీసుకున్న వెంటనే క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి, వారిలో మనోధైర్యాన్ని నింపాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది ప్రేమ్‌చంద్, బంగారి పాల్గొన్నారు.

అధికారుల క్షేత్ర పర్యటన

చిన్నగూడూరు, మార్చి 11 : మండలంలోని ఉగ్గంపల్లి, తుమ్మల చెరువు తండాల్లో మంగళవారం అధికారులు వరిపంట క్షేత్ర సందర్శన చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ పంటలు ఎండిపోతున్నాయని, ఎస్సారెస్పీ కాల్వల ద్వారా సాగునీరందించాలని కోరారు. సమస్యను ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తాహసీల్దార్ మహబూబ్‌అలీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భాస్కర్, విస్తరణాదికారి పవన్, రైతులు పాల్గొన్నారు.

రెడీమిక్స్ వాహనం బోల్తా

కేసముద్రం, మార్చి 11: నేషనల్ గ్రీన్‌ఫీల్డ్ హైవేకు సంబంధించిన రెడీమిక్స్ వాహనం మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో మంగళవారం అదుపు తప్పి బోల్తా పడింది. ఎస్సై మురళీధర్‌రాజ్ కథనం ప్రకారం.. మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులకు కోసం రెడీమిక్స్‌ను తీసుకొచ్చి, తిరిగి వెళ్తున్న వాహనం బొడ్రాయి సమీపంలో అదుపు తప్పిబోల్తాపడి, స్తంభానికి ఢీ కొట్టడంతో విరిగిపోయింది. డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదని ఎస్సై తెలిపారు.

రైతు భరోసా పూర్తిస్థాయిలో అందివ్వాలి

నెల్లికుదురు, మార్చి 11 : రైతు భరోసా పూర్తిస్థాయిలో అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఇస్సంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ.. మహిళలకు నెలకు రూ.2500, ఆత్మీయ భరోసా సంవత్సరానికి రూ.12వేలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి, ఏడాది దాటినా ఇప్పటివరకు ఒక్కరికీ నయా పైసా ఇవ్వలేదన్నారు. ఎన్నికల హామీలు అమలు చేయకపోతే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్, తోట నర్సయ్య, బత్తిని వెంకన్న, భిక్షపతి, పుల్లయ్య, యాకయ్య పాల్గొన్నారు.

నెల్లికుదురులో రెండు ఎస్సెస్సీ పరీక్షా కేంద్రాలు

నెల్లికుదురు : 21 నుంచి ప్రారంభంకానున్న పదో తరగతి వార్షిక పరీక్షల కోసం మండల కేంద్రంలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి రాందాస్ తెలిపారు. మంగళవారం ఆయన నెల్లికుదురు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తెలంగాణ ఆదర్శ పాఠశాలను పరిశీలించి మాట్లాడారు. మండలంలోని హైస్కూల్స్ నుంచి 358మంది పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎంలు జీవన్‌కుమార్, ఉపేందర్ పాల్గొన్నారు.

గ్రూప్-2లో ప్రణీత్‌కు 138వ ర్యాంకు

పెద్దవంగర, మార్చి 11 : ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాల్లో మండలంలోని కాన్వాయగూడెం గ్రామానికి చెంది న చెన్న ప్రణీత్ రాష్ట్రస్థాయిలో 138వ ర్యాం కును సాధించారు. దీంతో ప్రణీత్ కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులు ఆనం దం వ్యక్తం చేశారు. కష్టపడి చదవడం, పట్టుదలతో ముందుకెళ్లడమే ప్రణీత్ విజయానికి కారణమని కుటుంబ సభ్యులు తెలిపారు.

సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 11 : వరి పంట సోకే చీడపీడల నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల సూచించారు. మంగళవారం ఆమె మల్యాల గ్రామంలో వరి పంటలను పరిశీలించి మాట్లాడారు. ప్రస్తుతం సీజన్‌లో వరికి సుడిదోమ ప్రభావం అధికంగా ఉందని, సకాలంలో నివారణ చర్యలు చేపట్టాలన్నారు. క్లోరిపైరిపాస్, ప్రొఫెనోపాస్‌ను పిచికారీ చేయాలన్నారు. పాయలు తీసి మొక్కల మొదళ్లలో పడేటట్లు పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకుడు శ్రీనివాస్ రావు, ఏవో తిరుపతిరెడ్డి, ఏఈవో బాలాజీ పాల్గొన్నారు.

ఆకతాయిలకు కౌన్సెలింగ్

మహబూబాబాద్ రూరల్ : విద్యార్థినులు ఆకతాయిలపై అప్రమత్తంగా ఉండాలని షీ టీం ఎస్సై సునంద అన్నారు. మంగళవారం పట్టణ శివారులోని అనంతారం మోడల్ స్కూల్ పరిసరాల్లో విద్యార్థినుల వేధిస్తున్న ఆకతాయిలను పట్టుకొని కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు షీటీం ఆధ్వర్యంలో ఆకతాయిలను పట్టుకుని ఆఫీస్‌కు తీసుకెళ్లి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. విద్యార్థినులను వేధిస్తే వెంటనే 100కు గానీ, 8712656935 నంబర్‌లోగాని సంప్రదించాలన్నారు.

రైతు సమస్యలపై వెంటనే స్పందించాలి

మహబూబాబాద్ రూరల్ : రైతుల సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలని ఎమ్మెల్సీ డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్‌అండ్ బీ కార్యాలయంలో మండల అధికారులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల అధికారులు పేదలకు సేవలందించుటకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి అధికారి చెరువులు, కాల్వలు, కుంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, తమ దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.

రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

మహబూబాబాద్ రూరల్ : మున్సిపాలిటీ పరిధిలో ప్లాట్ల యజమానులు ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్‌లో పలువురు లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లను అందజేసి మాట్లాడారు. ల్యాండ్ రెగ్యులరైజేషన్ పథకం కింద 25శాతం రాయితీ ఉందని, సందేహాలుంటే మున్సిపల్ ఆఫీస్‌కు వచ్చి నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ

మహబూబాబాద్ రూరల్, మార్చి 11 : విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఎమర్జెన్సీ రిస్టోర్ టీంలను ఏర్పాటు చేసినట్లు సూపరిండెంటెంట్ ఆఫ్ ఇంజ్‌నీర్ నరేశ్ తెలిపారు. మంగళవారం ఆయన సర్కిల్ పరిధిలోని విద్యుత్ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రకృతి విపత్తులు, సాంకేతిక లోపం వల్ల ఏర్పడే అంతరాయాలను తగ్గించేందుకు బ్రేక్ డౌన్ టీంలను ఏర్పాటు చేశామన్నారు. ఈఆర్‌టీ వాహనాల ద్వారా జీపీఆర్ఎస్ లొకేషన్ ఆధారంగా ఫిర్యాదు అందిన వెంటనే వెళ్లి పని చేస్తారని అన్నారు. ఇందులో ఇన్సులేటర్లు, కేబుల్స్, కండక్టర్లు, నిచ్చెనలు ఉంటాయన్నారు.

క్షయవ్యాధిపై అవగాహన కల్పించాలి

మహబూబాబాద్ రూరల్ : క్షయవ్యాధి నివారణపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని టీబీ ప్రోగ్రామ్ అధికారి విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు టీబీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షయ ప్రధానంగా గాలి తుంపర్ల వల్ల వ్యాప్తి చెందుతుందని, రెండు వారాల పాటు దగ్గు ఉండి ఆకలి మందగించి, బరువు తగ్గితే వెంటనే ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. 6 నెలలు మందులు వాడితే తగ్గిపోతుందన్నారు. కార్యక్రమంలో కాలేజీ ట్యూటర్స్ రమాదేవి, శిరీష, రోహిణి, నీలిమా పాల్గొన్నారు.

రైస్‌మిల్లు పనులు నిలిపివేయాలి

కేసముద్రం, 1: కేసముద్రం మండలంలోని అసైన్డ్ భూమిలో నిర్మిస్తున్న రైస్ మిల్లుల నిర్మాణ పనులను నిలిపివేయాలని కోరుతూ ఎంసీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం డీటీ ఎర్రయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంసీపీఐ మండల కన్వీనర్ మర్రిపల్లి మొగిళి మాట్లాడుతూ.. రైస్ మిల్లులు నిర్మిస్తున్న భూములపై విచారణ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసైన్డ్ భూముల కు సంబంధించి నిబంధనలకు విరుద్ధంగా అనుమతి ఇచ్చారని అన్నా రు. కార్యక్రమంలో జాటోత్ బిచ్చానాయక్, ప్రతాప్ పాల్గొన్నారు.

ఉపాధి చెల్లింపుల్లో రివకరీ

కేసముద్రం:ఉపాధి పథకంలో పనులకు సంబంధించి అన్ని గ్రామాల్లో అవకతవకలను గుర్తించి, రికవరీ చేయాలని డీఆర్‌డీవో పీడీ మధుసూదన్‌రాజు మంగళవారం అధికారులను ఆదేశించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనులపై రెండు రోజులుగా మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావేదిక నిర్వహించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు చేసిన అవకతవకలను గుర్తించి, వారి నుంచి రూ.2,65,572 రికవరీ చేయాలని అధికారులను ఆదేశించారు. కాగా, ఏ గ్రామంలో ఎంత అవినీతి జరిగిందనే వివరాలు వెల్లడించలేదు. కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి మన్మోహన్‌రెడ్డి, అంబుడ్స్‌మెన్ ఆదాము, ఈవోపీఆర్‌డీ హరిప్రసాద్, ఏపీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

30శాతం నిధులు కేటాయించాలి

డోర్నకల్, మార్చి 11: విద్యా రంగానికి 30శాతం నిధులు కేటాయించాలని డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు భూక్యా శ్రీకాంత్ మంగళవారం మండలకేంద్రంలో తహసీల్దార్ కృష్ణవేణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలన్నారు. జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ తీర్మానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకుడు రమేశ్ పాల్గొన్నారు.

సర్వే డబ్బులు వెంటనే చెల్లించాలి

డోర్నకల్: కుల గణన సర్వేకు సంబంధించిన డబ్బులు వెంటనే చెల్లించాలని టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రం లో ఆయన మాట్లాడుతూ.. నవంబర్ నెలలో నిర్వహించిన కుల గణన సర్వేకు సంబంధించి ప్రభుత్వం నేటికీ ఉపాధ్యాయులకు డబ్బులు ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శివప్రసాద్ పాల్గొన్నారు.

మూఢ నమ్మకాలు వీడాలి

డోర్నకల్ : ప్రజలు మూఢ నమ్మకాలను వీడాలని డోర్నకల్ సీఐ భూక్యా రాజేశ్ అన్నారు. మండలంలోని చిల్కోడు గ్రామంలో సోమవారం రాత్రి మూఢ నమ్మకాలు, 100 డయల్, సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై కళాజాత బృందంతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... మంత్రాలు, క్షుద్ర పూజలను నమ్మి మోసపోవొద్దన్నారు. సైబర్ నేరాలపై అప్రమతంగా ఉండాలన్నారు. అత్యవసర సమయాల్లో 100 డయల్ సేవలను వినియోగించుకోవాలన్నారు.

ఎల్ ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

పెద్దవంగర, మార్చి11 : ఎల్ఆర్ఎస్ రాయితీని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వేణుమాదవ్ సూచించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎల్ఆర్ఎస్‌కు రాష్ట్ర ప్రభుత్వం 25శాతం రాయితీతో అవకాశం కల్పించిందని, ఈ నెల చివరి వరకు అవకాశం ఉంటుందన్నారు.

జాతీయస్థాయి స్కాలర్‌షిప్‌నకు విద్యార్థి

చిన్నగూడూరు, మార్చి11 : జాతీయస్థాయిలో నిర్వహించిన ఎన్ఎమ్ఎమ్ఎస్-2024 స్కాలర్‌షిప్‌నకు చిన్నగూడూరు ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి మురారి తపతి గంగా ఎంపికైనట్లు మండల విద్యాధికారి రవికుమార్ తెలిపారు. విద్యార్థినిని ఉపాధ్యాయుల బృందం మంగళవారం అభినందించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రహమాన్, సుగుణాకర్, నాగేశ్వర్‌రావు, సతీశ్, రఘుపతి, వ్యాయామ ఉపాధ్యాయుడు జక్కి నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★OT-TECHNICIANS (Exp.), PHARMACY (Exp.), LAB-TECHNICIANS (Exp.), DHOBI Worker & Computer Operators. Cont: Guardian Hospital, Mulugu 'X' Road, Wgl. 12 to 2 pm.
NTW-488

CHANGE OF NAME

★I, THOUTAM BHAGYA LAXMI, W/o. THOUTAM RAMBABU, R/o. 2-10-206, Kummari Wada, Near Pingili College, Waddepally, Hanumakonda-Dist T.S., have Changed my name from BHAGYALAKSHMI TATIPAMULA to BHAGYA LAXMI THOUTAM for all purposes.
NTW-6568

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

తులారాం ప్రాజెక్ట్ అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే కోరం కనకయ్య

తులారాం ప్రాజెక్టు వద్